మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# ఆర్థికాభ్యున్నతికి సంక్షేమ పథకాలు తోడు

## మహిళా లబ్దిదారులతో జూమ్ యాప్‌లో మంత్రి కెటిఆర్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 11 ప్రభాతవార్త :** విద్య వల్లనే మహిళల సాధికారిత సాధ్యమని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకుని మంత్రి కెటిఆర్ రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన మహిళలతో గురువారం జూమ్ యాప్ ద్వారా ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాతే మహిళాభివృద్ధి శరవేగంగా జరుగుతుందన్నారు. మహిళా స్వావలంబనే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాల వల్ల మహిళల ఆర్థికాభివృద్ధికి తోడు లభించిందన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది విద్యార్థినిలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను గురుకులం ద్వారా అందిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించినట్లు తెలిపారు. చట్టసభల్లో కూడా మహిళా రిజర్వేషన్ పరిధిని పెంచాలని తెలంగాణ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు. పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్ల భారం కారాదని కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా ఆర్థిక సహకారం అందించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి పారిశ్రామిక విధానంలో ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రపవానికి వచ్చే మహిళల సౌకర్యార్థం 102 వాహనాలు ఏర్పాటు చేసి ప్రభుత్వాసుపత్రుల్లోనే వైద్య సేవలందిస్తున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, జడ్చర్ల ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి కూడా జూమ్ యాప్‌లో మహిళలతో మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మి, పద్మలు మంత్రి కెటిఆర్‌తో మాట్లాడుతూ తమ సమస్యలను చెప్పుకున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక సంక్షేమ ఫలాలు ఏ విధంగా ఉన్నాయనే విషయాన్ని వారు చెబుతూ సంతృప్తి చెందారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ కోరమోని చిన్న నర్సింలు, జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ లక్ష్మి పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలు మరువలేనివి

- స్వాతంత్ర్యం అంటే ఒక్క రోజు చేసుకునే వేడుక కాదు
- 75 వసంతాల భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిది, ఆగస్టు 11 ప్రభాతవార్త:** స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకలలో భాగంగా ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సూచించారు. గురువారం వనపర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ఎకో పార్కు వరకు నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, జడ్పీచైర్మెన్ లోక్ నాథ్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థా నిలబడేందుకు 225 ఏళ్ల క్రితం నుండి స్వాతంత్ర్య భావనలతో మన పూర్వికులు, మహనీయులు చేసిన వెలకట్టలేని త్యాగాల మూలంగా నాలుగు తరాలు 150 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో 75 ఏళ్ల క్రితం 1947 ఆగష్టు 15న స్వాతంత్ర్యం సిద్దించిందని ఆయన తెలిపారు. స్వాతంత్ర్యం యొక్క విలువ దానికోసం చేసిన త్యాగాలు ఈ తరానికి భవిష్యత్ తరాలకు తెలియాలని ముఖ్యమంత్రి కేసీఆర్ 15 రోజుల పాటు భిన్నమైన కార్యక్రమాల ద్వారా తెలియజేయాలని పెద్ద ఎత్తున చర్చ జరగాలని వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్య వచ్చిన తర్వాత డా.బిఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని బృందం అనేక దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతరాజ్యాంగం రచించారని తెలిపారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను వివిధ కార్యక్రమాలను పెద్దఎత్తున చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు జరుగు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ ఫ్రీడం రన్ కార్యక్రమం జిల్లాలో 5 మున్సిపాలిటీలు, 9 మండలాలు సుమారు 20వేల మంది విద్యార్థులు, అధికారు, ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరుగుతుందని ఆమె తెలిపారు. 13వ తేదీన విద్యార్థులు, యువకుల సామాజీక వర్గాలతో వజ్రోత్సవ ర్యాలీ ఉంటుందని 14వ తేదీన సాంస్కృతిక జానపద కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని 15వ తేదీన స్వాతంత్య దినోత్సవ వేడుకలు ఇంటింటా జెండా ఆవిష్కరణ నిర్వహించాలని 16వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సామూహికంగా గీతాలాపన కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు.

అంతకు ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిరంజన్ రెడ్డికి విద్యార్థులు రాఖీలు కట్టి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. మంత్రి చిన్నారులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నాచెల్లెలు, అక్కా తమ్ముళ్ల ఆత్మీయతకు అద్దం పట్టే రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు (లోకల్‌బాడీ) ఆశీశ్ సంగ్వాన్, రెవెన్యూ డి.వేణుగోపాల్, మున్సిపల్ చైర్మెన్ గట్టు యాదవ్, వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న మంత్రి





చిన్నారులకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి

# కామన్వెల్త్ క్రీడల్లో రెండవ స్థానం తెలంగాణకే

- ఫ్రీడం రన్‌తో మరింత అభివృద్ధి వైపు పరుగులు
- రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కామన్వెల్త్ క్రీడల్లో పతకాల పట్టికలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం రెండోస్థానంలో ఉండడం మన రాష్ట్రంలో సాధించిన అభివృద్ధికి నిదర్శనమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్వతంత్ర వజ్రోత్సవాలు నిర్వహించు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్‌లో గురువారం నిర్వహించిన ఫ్రీడం రన్‌ను మంత్రి ప్రారంభించారు. జడ్పీ మైదానం నుంచి ప్రారంభమైన ఫ్రీడం రన్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ జాతీయ జెండా చేతపట్టి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫ్రీడం రన్‌లాగా తెలంగాణ అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. అన్ని రంగాల్లో దేశంలోనే రాష్ట్ర నంబర్ వన్ అని నొక్కి చెప్పారు. కులమతాలు, అసమానతలు లేని సమాజం కావాలని ఆయన ఆకాంక్షించారు. దేశంలోనే వెనుకబడిన జిల్లాగా ఉన్న మహబూబ్‌నగర్‌ను అభివృద్ధివైపు తీసుకెళ్లడం ఎంతో గరి ్వంచదగ్గ విషయమన్నారు. ఆకలి చావులు, అసనమాతలు పోవాలని కులం, మతం కాదు అభివృద్ధి కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పరుగులో కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్లు తేజస్ నందలాల్ పవర్, సీతారామారావు, మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింలు,ముడా చైర్మన్ గంజి వెంకన్న, వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



జాతీయ జెండా చేతపట్టి ఫ్రీడం రన్‌లో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం

## - ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతన మైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహయనిధి పేద ప్రజల పాలిటవర మని మహబూ బ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కల్వకుర్తి మండలం ఎల్లికల్ గ్రామానికి చెందిన పర్వతాలుకు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. సీఎం కేసీఆర్ మనిషి కాదు... మహాశక్తి అని ఆయన పేర్కొన్నారు. కార్యాక్రమంలో తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష , శివ, పర్వతాలు, నాయకులు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్సీ

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా ఎస్‌పి ఆర్. వెంకటేశ్వర్లు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 11,ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్‌పి ఆర్. వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మహబూబ్న గరన జిల్లా కేంద్రంలోని సుదర్శన్ ఫంక్షన్ హాలో రాష్ట్ర సాథయిలో విద్యార్థులకు సైబర్ నేరాలను అరికట్టే నైపుణ్యాలను అందించే శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు. ఈజీ మని సంపాధాన కోసం సైబర్ నేరస్తులు ప్రజలను మోసం చేయడం కోసం అనేక రకాలుగా ఫోన్‌కు మేసేజులు,వాట్సాఫ్ లింకులకు ఆకర్షితులు కాకుడదన్నారు. సైబర్ నేరాలను అరికట్టే విషయాలపై శిక్షణ పొందిన విద్యార్థులు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను చైతన్య పర్చి నేరస్తుల ఉచ్చులో పడకుండా అప్రమత్తం చేయాలని కోరారు.జిల్లా అడిషనల్ కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ మాట్లాడుతూ.అమాయక ప్రజలను గ్రామ స్థాయి నుంచే సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలన్నారు.ఎంతో కష్ట పడి సంపాదించుకున్న డబ్బును లాటరి పేరిగా,బహుమతులు వచ్చాని,సంస్థల ఎంచుకున్న వాటిలో మీకు డబ్బులు వచ్చాయనే మేసేజ్‌లు ప్రజలను నిలువు దోపిడికి గురవుతున్నరని, వాటిని అరికట్టేందుకు శిక్షణ పొందిన వారు నేరస్తుల చర్యలను తిప్పి కోటేలా ప్రజలకు వివరించాలని సూచించారు. అదనపు ఎస్‌పి ఏ. రాములు,డిఎస్‌పిలు మహేష్,షీటీం ఇంచార్జి సిఐ హనమప్ప, సిఐలు, ఎస్‌ఐ, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి వెంకటేశ్వర్లు

# విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని విద్యలో ఉన్నతంగా రాణించాలి

**వెల్దండ, ఆగస్టు 11, ప్రభాతవార్త:** విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకొని విద్యలో ఉన్నతంగా రాణించి దేశాభివృద్ధిలో తమ పాత్ర పోషించాలని ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లు అన్నారు. వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో మన ఊరు - మన బడి కార్యక్రమంలో రూ.9లక్షలతో చేపట్టిన సైన్స్ ల్యాబ్‌ను ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి సర్పంచ్ గోరటి శ్రీనివాసులు, ఎంపీపీ విజయజైపాల్‌నాయక్, జెడ్పీటీసీ విజితారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య, అభివృద్ధిపై వేల కోట్ల వెచ్చిస్తుందని, సీఎం కేసీఆర్ విద్యపై ప్రత్యేక దృష్టి సారించి దేశంలో ఎక్కడ లేని గురుకులాల విద్యాలయాలను ప్రారంభించారన్నారు. మన ఊరు - మన బడి ప్రణాళిక ద్వారా రూపురేఖలు మారుతున్నాయని స్పష్టం చేశారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నతంగా రాణించాలన్నారు. సమాజంలో చదువు ద్వారానే ఎంతో ముందుకు సాగుతారన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, ఎంపీడీఓ మోహన్‌లాల్, వైస్ ఎంపీపీ శాంతిగోపాల్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉప సర్పంచ్ అలివేలు తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

# వజ్రోత్సవాల్లో ప్రజల భాగస్వామ్యం అమోఘం - జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్,ఆగస్టు 11 ప్రభాతవార్త :** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజల భాగస్వామ్యం, స్ఫూర్తి అమోఘమని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్‌కుమార్ అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపు మేరకు రెండు వారాలపాటు నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం జిల్లాలో ఫ్రీడమ్ రన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 7 గం.లకు కలెక్టరేట్ ప్రాంగణం నుండి ప్రారంభమై ట్యాంక్‌బండ్, మైసమ్మగుడి నుండి తిరిగి కలెక్టరేట్‌కు చేరుకున్న ఈ ఫ్రీడమ్ రన్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జడ్పీ ఛైర్‌పర్సన్ పి. పద్మావతి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, జిల్లా ఎస్పీ కె.మనోహర్, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది, పెద్ద మొత్తంలో యువత, విద్యార్థులు భారీ సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని ఫ్రీడమ్ రన్ విజయవంతం చేశారు. త్రివర్ణ పతాకాలను చేతబూని అధికారులు, యువత, విద్యార్థులు పరుగెడుతుంటే ట్యాంక్‌బండ్ మొత్తం త్రివర్ణ పతాక శోభను సంతరించుకుంది. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ అందరికంటే ముందు పరుగెడుతూ ఉత్సాహంగా భారత్‌మాతాకి జై అని యువత, విద్యార్థుల్లో జోష్ నింపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మిగిలిన రోజుల్లో జరిగే వివిధ కార్యక్రమంల్లో సైతం ప్రజలు భాగస్వాములై దేశ సమగ్రతకై పునరంకితం కావాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ సందర్భంలో స్వాతంత్ర ్యం కొరకు పోరాడి ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వజ్రోత్సవాలు నిర్వహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతో 14 రోజుల పాటు రోజుకో కార్యక్రమం చొప్పున నిర్వహించడం జరుగుతుందన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ కుల,మత, ప్రాంత, వర్గ విభేదాలు లేకుండా మనమంతా భారతీయులమని ప్రపంచానికి చాటి చెప్పాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా ప్రజలు దేశభక్తి, దేశ సమైక్యత చాటుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈనెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి ఇంటిపై మువ్వన్నెల జాతీయ జెండా ఎగురవేయాలని ప్రజలను కోరారు. జిల్లా ఎస్పీ కె.మనోహర్ మాట్లాడుతూ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములై జిల్లాలో ఒక గొప్ప పండగ వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. ముఖ్యంగా యువత అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ ఫ్రీడమ్ రన్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, అడిషనల్ ఎస్పీలు రామేశ్వర్‌రావు, భరత్, జిల్లా అధికారులు యువత, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



ఫ్రీడమ్ రన్ నిర్వహిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

## - మండలంలో 3వ రోజు కొనసాగిన కాంగ్రెస్ స్వతంత్ర గౌరవ పాదయాత్ర



వీరాపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్

**ఇటిక్యాల,ఆగస్టు 11 ప్రభాతవార్త :** వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకే స్వతంత్ర గౌరవ పాదయాత్ర చేపట్టినట్లు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలో మూడోరోజు స్వతంత్ర గౌరవయాత్ర ప్రారంభమైంది. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నాగశిరోమణి, వద్దేపల్లి వైస్ ఎంపిపి సుజాత, స్థానిక నాయకులు లక్ష్మినారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్‌లు రవి, రాముడు, నాయకులు రవిప్రకాష్, రాము ఆధ్వర్యంలో వీరాపురం గ్రామం నుండి ప్రారంభమై దువ్వాసిపల్లి గ్రామంలోకి చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం వెంగన్నపల్లి గ్రామంలో పర్యటించి ధర్మవరం గ్రామానికి చేరుకుని స్వతంత్ర గౌరవ పాదయాత్ర కొనసాగించారు. అనంతరం వ్యవసాయ పొలంలో కొంతసేపు సేదదీరి తిరిగి అక్కడి నుంచి వేముల గ్రామ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని అబద్దాలు చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని అలాగే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. అలాగే టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దళితులను, నిరుద్యోగులను మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజల సమస్యలను తెలుసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర్యం కోసం పోరాడిన నాయకులను స్మరించుకోవాలి

## జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యే, కలెక్టర్ శ్రీహర్ష

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 11 ప్రభాతవార్త :** స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతీయ నాయకులను స్మరించుకుని చరిత్రలో నిలిచిపోయే విధంగా స్వాతంత్ర్య దినోత్సవాలు నిర్వహించాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సరిత అన్నారు. గురువారం గద్వాల పట్టణంలోని వైఎస్సార్ చౌక్‌లో 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సంబరాల సందర్భంగా ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి జడ్పీ ఛైర్‌పర్సన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75వ స్వాతంత్ర వజ్రోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఇప్పుడు మాకు నిరంతరం దేశ సేవలో తరించే విధంగా ప్రతి ఒక్కరు మన దేశానికి రుణపడి ఉండాలని అన్నారు. దేశ భక్తులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలని అన్నారు. కులమతాలకతీతంగా వజ్రోత్సవాలు నిర్వహించడం వల్ల దేశ సమైక్యత పెంపొందిందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశమే గర్వించే విధంగా 75వ వజ్రోత్సవాలలో మనం పాల్గొనడం మన అదృష్టమని కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండే విధంగా భవిష్యత్ తరాలకు తెలియజేసే విధంగా ఈ సంబరాలు జరుపుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలు నిర్వహిస్తున్నదని ప్రతి ఒక్కరు దేశభక్తి కలిగి ఉండాలని అన్నారు. నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటూ సుఖంగా జీవిస్తున్నాం అంటే ఆనాడు ఎందరో మహనీయుల త్యాగాల ఫలితం వల్ల మనకు స్వాతంత్ర్యం సిద్దించిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు జాతీయ సమైక్యతను చాటుతూ విజయవంతంగా సాగిన ఫ్రీడం రన్ వైఎస్సార్ చౌక్‌నుండి రాజీవ్‌మార్గ్ మీదుగా సాగింది. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి వజ్రోత్సవ వేడుకల గురించి వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్, డిఎస్పీ రంగస్వామి, కమిషనర్ జానకిరామ్, సిఐ చంద్రశేఖర్, ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి, ఉపాధ్యాయులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



శాంతి కపోతాలను ఎగురవేస్తున్న దృశ్యం

# కృష్ణానది తీర ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే



కృష్ణ నదితీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

**మక్తల్,ఆగస్టు 11 ప్రభాతవార్త :** కృష్ణానదికి భారీగా వరద వస్తుండడంతో మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం ఉదయం మండల పరిధిలోని నదితీర ప్రాంతాన్ని పరిశీలించి గ్రామాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రానికి ఎగువన గతవారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి ప్రాజెక్టు ద్వారా దిగువకు నీటిని విడుదల చేయడంతో తెలంగాణ రాష్ట్రంలోని మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూరు. మక్తల్ మండలాల పరిధిలోని నది పరివాహక ప్రాంతంలోని గ్రామాలోల్ల వరద ముప్పు ఉంటుందని తెలిపారు. నదీతీర ప్రాంతంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని సిఐ సీతయ్య, మక్తల్ ఎస్సై పర్వతాలును ఆదేశించారు.

# నరనరంలో దేశభక్తి నిండాలి



ఫ్రీడం రన్‌లో ఎమ్మెల్యే డా. లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త :** దేశంకోసం అమరులైన స్వాతంత్ర సమరయోధులను స్మరించుకుని నరనరాన దేశభక్తి నింపుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఫ్రీడం రన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు.



ఫ్రీడం పార్కు ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే

***ఫ్రీడం పార్కు ప్రారంభం..*** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు శ్రీనివాస్‌నగర్ కాలనీలో రూ. 20.00 లక్షలతో అభివృద్ధి చేసిన ఫ్రీడం పార్కును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ కోడ్గల్ యాదయ్య, ఎంఈఓ మంజులాదేవి, మున్సిపల్ ఛైర్ పర్సన్ లక్ష్మి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై మువ్వెన్నెల జెండా ఎగురవేయాలి
### - మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

**కల్వకుర్తి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఇంటిపై మువ్వెన్నెల జెండా ఎగురవేద్దామని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటిలో గురువారం 9వ వార్డులోని బాల్‌రాంనగర్ కాలనీలో కాలనీ వాసులకు మువ్వెన్నెల జెండాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మహనీయుల పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేసేలా అందరిలోను దేశభక్తి పెంపొందించేలా స్వాతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వజ్రోత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ నెల 22వ తేదీ వరకు వజ్రోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మారోజు మధు, కిరణ్, ఖాదర్, జహంగీర్, చిరంజీవి, మల్లేష్, శ్రీశైలం, వజ్రం, కృష్ణయ్య, కలీం, శివ, సంతోష్, ప్రశాంత్‌చారి, సాబేర్, మున్సిపల్ సిబ్బంది యాదగిరి, బక్కయ్య, లక్ష్మయ్య ఉన్నారు.



జాతీయ జెండాలను కాలనీ వాసులకు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

## ప్రభుత్వం వీఆర్ఏ లకు కనీస వేతనాలు అమలు చేయాలి
### - సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ

**అమరచింత, ఆగస్టు 11 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న వీఆర్ఏ లకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్‌వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అమచింత మండల తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏ లు చేస్తున్న 18వ రోజు సమ్మెలో భాగంగా ఆయన మద్దతు తెలుపుతూ మాట్లాడారు రాష్ట్రంలో 18 రోజులుగా వీఆర్ఏ లు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ నాయకులకు వారసత్వాలు ఉన్నప్పుడు వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వడం తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏ లసమస్యలు ప్రభుత్వం పరిష్కరించేవరకు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని వీఆర్ఏ లు చేస్తున్న పోరాటాలకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.రాజు, బుచ్చన్న, వీఆర్ఏ లు మహిమూద్, మునిస్వామి, రవి కుమార్, నారీ, వెంకటన్నఅర్జున్, గాయిత్రి, పాల్గొన్నారు.



వీఆర్ఏల సమ్మెకు మద్దతుగా మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు

## మూడవ రోజు స్వతంత్ర గౌరవ పాదయాత్ర

**కెటిదొడ్డి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** కెటిదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామంలో గురువారం ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ చాలామంది నిరుద్యోగులు ఉన్నారని మీకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి మోసం చేసి ఇంతవరకు ఒక్క విద్యార్థికి కూడా ఉద్యోగం ఇవ్వని టిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వాలు పతనమైనప్పుడే విద్యార్థులు బాగుపడతారని అందుకే ఈసారి దేశంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉద్యోగాలు కల్పిస్తామని, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అన్నారు. గట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి గౌస్, కెటిదొడ్డి మండల అధ్యక్షుడు శ్యామ్, మల్దకల్ మండల అధ్యక్షుడు నల్లారెడ్డి, మాజీ జడ్పీటిసి ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బల్గెర నారాయణరెడ్డి, వీరుబాబు, బుజ్జమ్మ, వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మూడవ రోజు పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

## రైతులకు అవగాహ‌ణ కల్పించిన వ్యవసాయ అధికారులు

**బిజినేపల్లి, ఆగస్టు11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని లట్టుపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారులు వాతవ రణ మార్పులకు అనుసందా నముగా స్థిర స్థాపక కుంటుం బాల ఆబివృద్ధి ఆనే పథకం గురించీ రైతులకు ఆవగాహణ కార్యక్రమం నిర్వహించారు, గురువారం రైతులకు ఇక్రీసాట్ వారు ఎంపిక చేయబడి ఇంకా ఆర్హత కలిగి లబ్ధి పోందని రైతుల వివరాలు తెలిపారు, ఈ పథకంలో ఇంకా 321 మంది రైతులు మిగిలిపోవడం జరిగిందని మిగిలిన రైతులు ఈ పథకం ఆగస్టు నెల ఆకరు వరకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, పి,జై,టిఎస్,ఎ యు ద్వార ఎంపిక కాబడిన 8 ప్యాకేజీల గురించి రైతులకు తెలిపారు, ఈ పథకంలో రైతుల వాటా 25శాతం కట్టినట్లయితే మిగిలిన 75శాతంలో కేంద్రం వాటా50శాతం, రాష్ట్రప్రభుత్వం 25శాతం లబ్దిజరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎఓ నీతి, ఎఈఓ, ఆఖిల్‌కుమార్, గ్రామ సర్పంచ్, వెంకటయ్య, ఊడుగులకుంట తాండ సర్పంచ్ చందులాల్, గ్రామ రైతులు పాల్గోన్నారు,



రైతులకు ఆవగాహణ కల్పిస్తున్న ఎఓ నీతి

## విధుల్లో చేరిన ఫీల్డ్ అసిస్టెంట్లు

**ఉప్పునుంతల, ఆగస్టు 11 ప్రభాతవార్త :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విజయవంతంగా సాగేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లను గతంలో నియమించారు. గత రెండు సంవత్సరాల నుండి విధులకు హాజరు కాని ఫీల్డ్ అసిస్టెంట్లు గురువారం విధుల్లో చేరారు. ఫీల్డ్ అసిస్టెంట్లు తమ సమస్యలపై ఉద్యమిస్తున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం విధుల నుండి తొలగించగా తమ కుటుంబాలు వీధిన పడకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్లు రాష్ట్ర స్థాయిలో ఉద్యమించగా గతకొన్ని నెలల క్రితం విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించినప్పటికి పూర్తిస్థాయిలో ఆదేశాలు రాకపోవడంతో వారు విధుల్లో చేరలేదు. ఇటీవల ఈజిఎస్‌లో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని ఉత్తర్వులు రావడంతో ఎంపిడిఓ విజయభాస్కర్ వారిని విధుల్లోకి తీసుకున్నారు. ఎంపిడిఓతో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, ఎపిఓ సుదర్శన్‌గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్లు సింగోటం, ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లయ్య, దేవేందర్, చంద్రయ్య, బాలపీరు, రమేష్ ఉన్నారు.



ఫీల్డ్ అసిస్టెంట్లను విదుల్లోకి తీసుకుంటున్న ఎంపిడిఓ

## కంసాన్‌పల్లి పాఠశాలలో విద్యార్థులకు టీషర్టుల వితరణ

**ఉప్పునుంతల, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండలంలోని కంసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గురువారం హైద్రాబాద్‌లోని ఎస్‌వివి ఉన్నత పాఠశాల యాజమాన్యం వారు కంసాన్‌పల్లిలోని ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న భాగ్యరేఖ, శ్యామల, ఉపాధ్యాయ బృందం చే టీ షర్టుల పంపిణీ చేశారు. పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థికి టీషర్టు అందేలా కృషి చేసిన వారికి ఎస్‌వివి యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి పాఠశాల హెచ్‌ఎం విజయకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



విద్యార్థులకు టీ షర్టులు పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్తులు

**బిజినేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** గత నాలుగు సంవత్సరాల క్రితం గ్రామం లో 11కేవి విద్యుత్ లైన్ ఇండ్ల మద్యలోవుందని స్థానిక ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి తెలపడంతో స్పందించిన ఆయన తన స్వంత నిదుల నుంచీ నిధులు మంజూరు చేయించి లైన్ మార్చుతున్నందుకు గ్రామ సర్పంచ్, ఉపస ర్పంచ్, గ్రామపేద్దలు గురువారం ఆయనకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు, గ్రామంలో చాల కాలం నుండి లైన్‌తో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారని ఎమ్మెల్యే చోరవతో 10లక్షల రూపాయలు మంజూరు చేయించి లైన్‌ను ఇక్కడి నుండి మార్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారని ఆన్నారు,

## స్వాతంత్ర్యం తెచ్చినట్లు చరిత్ర వక్రీకరణకు బిజెపి కుట్ర
### - టీపీసీసీ సంయుక్త కార్యదర్శి ప్రదీప్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రశాంత్‌రెడ్డి ఆరోపణ





లక్ష్మీపల్లిలో పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, హాజిలాపూర్‌లో ప్రసంగిస్తున్న జియంఆర్

**దేవరకద్ర రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** తామే స్వాతంత్ర్యం తెచ్చినట్లు చరిత్రను వక్రీకరించడానికి బిజేపి కుట్ర పన్నుతుందని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి ప్రదీప్‌కుమార్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి ఆరోపించారు. దేవరకద్ర మండలంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఆజాదికా స్వాతంత్ర భారత గౌరవ్ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీపల్లిలో పాదయాత్ర ప్రారంభోత్సవాన్ని ఉద్దేశించి ప్రదీప్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి ప్రసంగించారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపి అడ్రస్ లేదన్నారు. స్వాతంత్ర్యం తీసుకవచ్చి నవభారత నిర్మాణానికి శ్రీకారం చుట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజల్లో స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని రగిలించడానికే ఈ పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో మరే ఉద్దేశ్యం లేదన్నారు. స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో ఒక పేజి కూడ లేని బీజేపి తామే స్వాతంత్ర్యం తీసుకవచ్చినట్లు ప్రచార ఆర్భాటానికి తెరలేపడం విడ్డూరంగా ఉందని వారు విమర్శించారు. కొంతమంది పేర్లను వాడుకొంటూ బీజేపి చరిత్రను వక్రీకరించడానికి కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. 1885 మొదలుకొని 1947 వరకు జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో ఉప్పు సత్యాగ్రహం, సహాయనిరాకరణ, క్విట్ ఇండియా తదితర ఉద్యమాలను నడిపి బ్రిటీష్ పాలకులను పారద్రోలి దేశానికి అప్పట్లో కాంగ్రెస్ స్వాతంత్ర్యం తీసుకవచ్చిందన్నారు. పాదయాత్ర బస్వాయపల్లి, హాజిలాపూర్, చౌదర్‌పల్లిల మీదుగా దేవరకద్రకు చేరుకొంది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్తకార్యదర్శి ప్రదీప్‌కుమార్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు కుర్వరాందాసు, టీపీసీసీ ఓబిసి ఉపాధ్యక్షుడు రాజమూరి శ్రీనివాసులు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీఅహ్మద్, అంజి, రాజు, కావలి అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ఆజాదికా స్వాతంత్ర భారత గౌరవ్ పాదయాత్రలో జియంఆర్..**

దేవరకద్ర మండలం హాజిలాపూర్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జరిగిన ఆజాదికా స్వాతంత్ర భారత గౌరవ్ పాదయాత్రలో టీపీసీసీ కార్యదర్శి జి.మధుసూధన్‌రెడ్డి( జియంఆర్) పాల్గొన్నారు.

## రాఖీపౌర్ణమి సందర్బంగా ఐచ్ఛిక సెలవుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్

**నాగర్‌కర్నూల్, ఆగస్టు 11 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబంలో రాఖీ పౌర్ణమి ఘనంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా ప్రతి సంవత్సరం జిల్లాలోని అన్ని పాఠశాలలు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఐచ్ఛిక సెలవు ఇస్తున్నారు. అంతేకాకుండా 75వ స్వతంత్ర వజ్రోత్సవం సందర్భంగా ఆగస్టు 12వ తేదీన నిర్వహించే పాఠశాల స్థాయి ఆటల పోటీలను చాలా పాఠశాలల్లో ప్రారంభించాయి. మిగతా పాఠశాలల్లో తర్వాత నిర్వహించుకునేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అన్ని సిద్ధం చేసుకున్నారు. కావున విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయులను దృష్టిలో ఉంచుకుని సహృదయంతో ఈ అంశాన్ని పరిశీలించి ఐచ్ఛిక సెలవు ఇచ్చుటకు అనుమతించాలని బుధవారం జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా పిఆర్‌టియు టిఎస్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల సురెందర్‌రెడ్డి, పత్రికా సంపాదకులు దొడ్ల సత్యనారాయణరెడ్డి, సభ్యులు బాబురావు, సుదర్శన్‌లు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ అందుకు సానుకూలంగా స్పందించి డీఈఓకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు. రాఖీ పౌర్ణమి ఐచ్ఛిక సెలవును పాఠశాలల ఉపాధ్యాయులు వినియోగించుకునేలా ఆదేశాలిచ్చిన కలెక్టర్ ఉదయ్‌కుమార్‌కు పిఆర్‌టియు టిఎస్ జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న పిఆర్‌టియు నాయకులు

## చిన్నపిల్లలందరికి ముంపు బెనిఫిట్స్ ఇవ్వాలని జేసీకి వినతి

**రేవల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** ఏదుల రిజర్వాయర్ ముంపు బాధిత బండరావిపాకుల కుటుంబాల చిన్న పిల్లలకు కూడా ముంపు పునరావాస నిర్వాసితులకు చట్టం ప్రకారం చిన్న పిల్లల బెనిఫిట్స్ అందరికి ఇవ్వాలని అదే విధంగా గ్రామంలో జరిగిన నిరాహార దీక్ష లో ఇచ్చిన గడువు నెల వరకు బాధితులందరికి గుడ్‌విల్ ప్లాట్ తో పాటు గ్రామం మొత్తానికి నష్టపరిహారం టోకెన్స్ ఇచ్చి సకాలంలో ఇవ్వాలని మరోసారి జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు నిర్వాసిత పోరాట కమిటీ, సీపీఎం పార్టీ కమిటీ సంయుక్తంగా కలిసి విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్నపిల్లల బెనిఫిట్స్ చట్టంలో ఏవేవి ఉన్నాయో పరిశీలించి అమలు చేస్తామన్నారు. మీరు కూడా చట్టాన్ని పరిశీలిన చేసి బెనిఫిట్స ఏం ఉన్నాయో మా దృష్టికి తీసుకురండి అని సూచించారు. చిన్న పిల్లల వ్యక్తి గత ఆధార్ కార్డులు దరఖాస్తులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గొర్రెల పెంపకం దార్ల సహకార జిల్లా యూనియన్ డైరెక్టర్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి.దేవేందర్, ముంపు నిర్వాసితుల పోరాట కమిటీ బండరావిపాకుల గ్రామం కన్వీనర్ గోపాల వెంకటయ్య, గ్రామ నాయకులు గోపాల్, రాములు, శివయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

## స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి
### - జిల్లా కలెక్టర్ శ్రీహర్ష

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 11 ప్రభాతవార్త :** 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశం హాలులో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అందరు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని కలెక్టర్ కోరారు. స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై ప్రభుత్వం నుండి మార్గదర్శకాలు రావలసి ఉందని, అంతకంటే ముందుగా ఏర్పాట్లపై అందరు అధికారులు సిద్దంగా ఉండాలని అన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలు నిర్వహించనున్నామని అందుకనుగుణంగా డయాస్, బారికేడింగ్ ఏర్పాటుతో పాటు లోపల, వెలుపలికి వెళ్లే దారిని లెవలింగ్ చేయాల్సిందిగా ఆర్‌అండ్‌బి అధికారికి సూచించారు. వేడుకలకు వచ్చే అతిథిగా పోలీస్ గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చూడాల్సిందిగా అడిషనల్ ఎస్పీకి సూచించారు. పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని, రోడ్లవెంట ముళ్ల పొదలను తొలగించాలని, పరేడ్ గ్రౌండ్‌లో వాటరింగ్ చేయాలని మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్‌కు సూచించారు. పలు రంగుల పూలతో డయాస్‌ను అందంగా అలంకరించాలని, విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, ముఖ్య అతిథికి జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ప్రసంగం రూపొందించాల్సిందిగా కోరారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం అతిథులను ఆహ్వానించాలని, ఇన్విటేషన్ కార్డు రూపొందించాలని, ఓవరాల్‌గా అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన పనులను పూర్తి చేసేలా, వేడుకలు విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని ఆర్‌డిఓ రాములుకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఐదుకు మించకుండా చేసి సిద్దంగా ఉంచుకోవాల్సిందిగా కోరారు. విధి నిర్వహణలో చక్కటి ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు ఇచ్చేందుకు అన్ని శాఖల అధికారుల నుండి వివరాలు తెప్పించుకుని సిద్దంగా ఉంచుకోవాలని కలెక్టరేట్ ఏఓకు సూచించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి చందునాయక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
### - జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్

**వనపర్తి క్రైమ్, ఆగస్టు 11 ప్రభాతవార్త:** 75వ వజ్రోత్సవాలను పురస్కరించుకొని వన మహోత్సవంలో భాగంగా 5వేల మొక్కలు అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్ నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఇందుకోసం అందరు మొక్కలు నాటాలని ఆయన అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం వనపర్తి జిల్లా శ్రీనివాసాపూర్ అటవీశాఖ ప్రాంతంలో అదనపు ఎస్పీ, పోలీస్ అధికారులు, అటవీశాఖ అధికారులు సిబ్బందితో కలిసి మొక్కలు 5వేల మొక్కలు నాటారు. అదనపు ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో మొక్కలు నాటాలని చెప్పారు. చెట్లను మానవాళి అవసరాల కోసం నరికివేయడం అందుకు అనుగుణంగా మొక్కల పెంపకం చేపట్టకపోవడం కారణంగా కరువు పరిస్థితులు ఏర్పడుతున్నా యని అందువల్ల ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా సకాలంలో రుతుపవనాల రావడమే కాకుండా సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని చెప్పారు. వన మహోత్సవంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావడం ద్వారా బావితరాలకు కాలుష్య రహితమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ ఆనంద్ రెడ్డి, అటవీశాఖ అధికారి పివి రామకృష్ణ, ఫారెస్ట్ రేంజర్ అధికారి మహేందర్, డిప్యూటీ రేంజ్ అధికారి వాణి కుమారి, వనపర్తి సీఐ ప్రవీణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జగన్, వనపర్తి రూరల్ ఎస్ఐ చంద్రమోహన్, పట్టణ ఎస్ఐ యుగంధర్ రెడ్డి పోలీస్ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



వన మహోత్సవంలో పాల్గొన్న పోలీస్ అధికారులు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి
### - తహసిల్దార్ సువర్ణరాజ్

**చిన్నచింతకుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించారు. 75వ భారతదేశ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం చిన్నచింతకుంట గ్రామ యువత, మండల రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల తహసిల్దార్ సువర్ణరాజ్ హాజరై ప్రసంగించారు. రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణానికి భరోసాగా ఉపయోగపడేదని ఇది మంచి సేవ కార్యక్రమం కాబట్టి రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని పిలుపునిచ్చారు. దాదాపు 40 మంది దాతలు రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ వైద్య బృందం పాల్గొన్న వారికి జిల్లా కలెక్టర్ జారీ చేసిన సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్‌గౌడ్, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మహమూద్, ఎంపిఓ అనిల్‌కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు వెంకటేష్, గంగాధర్, మహేందర్, కార్యక్రమ నిర్వాహకులు ఎస్. శేఖర్, ఎస్. చంద్రశేఖర్, మధు, ఎండి వహీద్, మున్వర్, ప్రవీణ్‌తో పాటు రెడ్‌క్రాస్ వైద్య బృందం, గ్రామ యువత, ప్రజలు పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఎస్సై

## బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో రక్షాబంధన్

**రేవల్లి, ఆగష్టు 11 ప్రభాతవార్త:** గురువారం రేవల్లి మండల బీజేపీ మహిళా మోర్చ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మల్లేష్ తో పాటు కానిస్టేబుల్ లకు మహిళా మోర్చా కార్య కర్తలు రాఖీలు కట్టారు. అదేవిధంగా మండల రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీరాములు, ఆఫీస్ సిబ్బందికి కూడా రాఖీలు కట్టారు. కార్యక్రమంలో మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు నాగమణి, కార్యకర్తలు సరిత, మాధవి, లక్ష్మి, కావలి నాగమణి తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ సిబ్బందికి రాఖీలు కడుతున్న బీజేపీ మహిళలు

## అమరచింత ఎంపీడీఓ కార్యాలయంలో జెండాల పంపిణీ

**అమరచింత, ఆగష్టు 11 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ల వజ్రోత్సవాల సందర్భంగా గురువారం అమరచింత మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన సర్పంచులకు పంచాయితీ కార్యదర్శులకు జాతీయ జెండాలను ఎంపీడీఓ జ్యోతి, వైస్ ఎంపీపీ బాల్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు ఆశిరెడ్డి పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాలను ఆవిష్కరించుకోవాలని ఎంపీడీఓ జ్యోతి ఆయా గ్రామాల ప్రజలను, అధికారులను కోరారు.



జాతీయ జెండాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## ముఖ్యమంత్రి, మంత్రులకు పాలాభిషేకం చేసిన ఫీల్డ్ అసిస్టెంట్‌లు

**గోపాల్‌పేట, ఆగష్టు 11 ప్రభాతవార్త :** గోపాల్‌పేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఫీల్డ్ అసిస్టెంట్ లను మళ్లీ విధుల్లోకి తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ హుస్సేనప్ప, ఏపీఓ నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు డి.బాలరాజు, బి.రాములు, బి.కృష్ణయ్య, మహేశ్వర్, పి.శ్రీనివాసులు, పి.భాగ్యలక్ష్మి, జయ్‌పాల్, తిరుపతి రెడ్డి, సుధాకర్ గౌడ్, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.



పాలాభాషేకం చేస్తున్న ఫీల్డ అసిస్టెంట్లు

## వట్టెం నవోదయలో పలు కార్యక్రమాలు



వట్టెం నవోదయలో ఫోటో ఎగ్జిబిషన్‌లో పాల్గోన్న విద్యార్థులు

**బిజినేపల్లి, ఆగస్టు11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వట్టెం నవోదమలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు, భారత స్వాతంత్ర వజ్రోత్స వాలలో బాగంగా వట్టెం నవోదయలో దేశవిభజన భయానక సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని విద్యాలయ ఆవరణలో ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు, ఈ సందర్బంగా ప్రిన్సీపాల్ భాస్కర్‌కుమార్ మాట్లాడుతూ దేశవిభజన సమయంలో ప్రజలు ఎదుర్కోన్న కష్టాలను తెలుసుకునేందుకు ఈ చిత్ర ప్రదర్శన ఉపయోగపడుతుందని ఆయా సన్నివేశాలను స్పూర్తిగా తీసుకోని విధ్యార్థులు దేశభక్తిని పేంపోందించుకోవాలని పిలుపునిచ్చారు, మత సామరస్యము ఐక్యతతో దేశ భక్తిని ఆలవర్చుకోవాలన్నారు, ఆనాటి చిత్రాలను విధ్యార్థులు తిలకించారు,

## శ్రీ సంతాన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**గద్వాల, ఆగస్టు 11 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని రేపల్లె గ్రామంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ సంతాన వేణు గోపాలస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఉమ్మడిజిల్లా కెటిఆర్ యువసేన ప్రధాన కార్యదర్శి కృష్ణకుమార్‌రెడ్డి, తెరాస పార్టీ నాయకులు దామోదర్‌రెడ్డి, రమేష్‌నాయుడు, ఎల్లప్ప, గోపాల్‌రెడ్డి, రేపల్లె గ్రామస్తులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## మండలంలో జోరుగా స్వతంత్ర వజ్రోత్సవాలు

**ఉప్పునుంతల, ఆగస్టు 11 ప్రభాతవార్త :** మండలంలో ఈనెల 8వ తేదీ నుండి ప్రారంభమైన స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ ఆవరణలో అంగన్‌వాడి కార్యకర్తల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న వారిని న్యాయనిర్ణేతలు గుర్తించి ఎంపిక చేసిన వారికి ఎంపిడిఓ విజయభాస్కర్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఉప్పునుంతల నర్సరీని పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓతో పాటు మండల పంచాయతీ అధికారి నారాయణ, ఎపిఓ సుదర్శన్‌గౌడ్, సర్పంచ్ సరితానంతరెడ్డి, ఉపసర్పంచ్ దొంతు పుల్లమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, మర్రిపల్లి పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, కట్టనంతరెడ్డి, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న ఎంపిడిఓ

# ఉత్సాహంగాసాగిన వజ్రోత్సవ వేడుకలు

**చిన్నచింతకుంట, ఆగస్టు 11 ప్రభాతవార్త :** భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఎస్పీ ఆర్. వెంకటేశ్వర్లు ఆదేశానుసారం గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని స్థానిక ఎస్సై భాగ్యలక్ష్మిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి చిన్నచింతకుంట జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్‌గౌడ్, తహసిల్దార్ సువర్ణరాజు, ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్, ఎంపిఓ అనిల్‌కుమార్, కో ఆప్షన్ సభ్యులు మహమూద్, ఉపసర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు సి. వరప్రసాద్, జిహెచ్‌ఎం రామలింగం, అంగన్‌వాడి సూపర్‌వైజర్ వెంకటేశ్వరమ్మ, మండల గిర్దావర్ తిరుపతి, నాయకులు వట్టెం రాము, బాలరాజు, కె. రమేష్, సి. యాకోబ్, వెంకటేష్, రియాజ్, కురుమూర్తి, నరసింహ, ఆటో చందు, అంగన్‌వాడి కార్యకర్తలు మార్తమ్మ, శ్రీదేవి, రూతమ్మ, శ్యామల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**గోపాల్‌పేటలో..** గోపాల్‌పేట మండల కేంద్రంలో గురువారం ఉదయం స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుతల్లి విగ్రహం నుంచి గోపాల్‌పేట బస్టాండ్ వరకు తిరిగి పోలీస్ స్టేషన్ దగ్గర ఉన్న తెలుగు తల్లి విగ్రహం వరకు అనంతరం తెలెగె తల్లి విగ్రహానికి ఎస్ఐ నవీద్ పూల మాల వేశారు. ఈ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంధ్య, జడ్పీటీసీ మందభార్గవి, తహసిల్దార్ సునిత, ఎస్ఐ ఎం నవీద్, డిప్యూటీ తహసిల్దార్ షేక్ జకీర్, మండల ఇన్చార్జ్ ఎంపీడీఓ హుస్సేనప్ప, ఎపీఓ నరేందర్, సర్పంచ్ శ్రీనివాసులు, రైతు బంధు మండల అధ్యక్షుడు తిరుపతయ్య యాదవ్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోదండం, మండల కోఆప్షన్ సభ్యులు మతిన్, సీనియర్ నాయకులు కోటేశ్వర్ రెడ్డి, మణ్యం నాయక్, పాల్గొన్నారు.

**అమరచింతలో..** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో అధికారులు, వివిధ రాజకీయ నాయకులు బస్టాండ్ లో జాతిపిత మహాత్మగాంధీ విగ్రహానికి పూల మాలలు వేశారు. జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఫ్రీడం రన్ ను మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మంగమ్మ, తహసిల్దార్ సింధూజ, ఎంపీడీఓ జ్యోతి, స్థానిక ఎస్ఐ జయన్న జాతీయ జెండాను ఊపి ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, వివిధ పార్టీ రాజకీయ నాయకులు పాల్గొని భగత్ సింగ్ విగ్రహం వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు. పట్టణంలో ఆకర్షణీయంగా నిలిచింది.

**వంగూరులో..** మాతృదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు గడుస్తున్న సందర్భంగా దేశ, రాష్ట్ర గ్రామాల్లో సైతం వజ్రోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే గురువారం ఉదయం రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యాశాఖతో పాటు పలు శాఖల అధికారుల సమన్వయంతో ప్రజా ప్రతినిధులు ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వంగూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారి వంగూరు గేటు వరకు ఫ్రీడం రన్‌ను నిర్వహించారు. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గణేష్‌రావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలుయాదవ్, కేటీఆర్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు అంకు సురేందర్, నాయకులు రాజేందర్‌రెడ్డి, ఎల్లగౌడ్, రాజారంగారావు, ప్రవీణ్‌రెడ్డి, ఎంఈఓ శంకర్‌నాయక్, నర్సింహ్మారెడ్డి, జంగయ్య ఉన్నారు.

**వీపనగండ్లలో..** స్వతంత్ర్య భారతదేశంలో స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్రంలో వజ్రోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో మండల కేంద్రంలో కూడా పోలీస్ స్టేషన్ పరిధిలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల టూకే రన్ నిర్వహించి యువకుల్లో చైతన్యం కలిగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంపీడీఓ కతలప్ప, ఎస్ఐ రామన్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో పోలీస్ బృందం డాక్టర్ షబానా బేగం, సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు త్యనారాయణ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యురాలు మౌలానా, బి.రజాక్, వీఆర్‌డీఓ, ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది, గ్రామ పంచాయితీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపురంలో..** మండల కేంద్రంలోని బాదం సరోజిని ఫంక్షన్ హాల్ నుండి పోలీస్ స్టేషన్ వెనక భాగంలో గల మైదానం వరకు గురువారం 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న భారత వజ్రోత్సవంలో భాగంగా ఫ్రీడం రన్ ను ఎస్ఐ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో భారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ ఎంతో మంది జాతీయ నాయకుల పోరాట పటిమతో నేడు భారతదేశంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభిస్తున్నాయని అన్నారు. 75 ఏళ్లలకు సంకేతరకగా విద్యార్థులు 75 ఆకారంలో నిలబడి వజ్రోత్సవాల సందర్భంగా జాతీయ నాయకులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామ్యా నాయక్, సర్పంచ్ వెంకటరమణ, నిర్మలాసుదర్శనాచారి, గోపాల్, తహసిల్దార్ భానుప్రకాష్, ఎంపీడీఓ విజయ్ కుమార్, ఎంపీఓ రాజు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లిలో..** 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకలలో బాగంగా ప్రజలతో కలిసి యంపిపి. శ్రీనివాస్‌గౌడ్, సింగల్‌విండోచైర్మెన్, బాల్‌రాజ్‌గౌడ్, తహసిల్దార్ ఆంజిరెడ్డిలు మండల కేంద్రంలోని ఆంబేడ్కర్‌చౌరస్తా నుండి వెలుగొండ గేట్ వరకు 2కే రన్‌లో పాల్గోన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యయులు, ప్రజాప్రతినిదులు, పోలీసు ఆదికారులు తధితరులు ఉన్నారు,

**అడ్డాకులలో..** 75వ స్వాతంత్ర వజ్రోత్సవాలలో బాగంగా గురువారం మండల కేంద్రంలో చేపట్టిన ఫ్రీడం రన్‌ను ఎంపిపి నాగార్జున్ రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని వీధులలో జాతీయ జెండాలను చేతపట్టుకుని భారత్ మాతాకీ జై.... అంటూ స్లోగన్‌లు ఇచ్చారు. అనంతరం బస్టాండు ఆవరణలో జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయకుమార్, ఎంపిడిఓ మంజుల, వివిద గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, బిజెపి, టీఆర్ఎస్, కాంగ్రెస్, నాయకులు పాల్గొన్నారు.

**దేవరకద్ర రూరల్‌లో..** దేవరకద్ర మండలంలో గురువారం ఫ్రీడంరన్ నిర్వహించారు. స్థానిక కురుమూర్తి దేవస్థానం కమాన్ నుండి డోకూర్ వరకు ఈ ఫ్రీడంరన్ నిర్వహించారు. అలాగే కౌకుంట్లలో సర్పంచ్ స్వప్నకిషన్‌రావు, ఉపసర్పంచ్ నరసింహ్మలుల అధ్వర్యంలో ఫ్రీడమ్‌రన్ నిర్వహించారు. జీన్గరాలలో సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి అధ్వర్యంలో నాగారంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్ అధ్వర్యంలో ఫ్రీడంరన్ నిర్వహించారు.

**మూసపేటలో..** 75 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వజ్రోత్సవాలలో భాగంగా ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని జాతీయ జెండాలను పంపిణీ చేయడం జరిగింది. తిమ్మాపూర్ గ్రామంలో యువకులు జెండాలు పంపిణీ చేస్తూ జాతీయ జెండాలతో గ్రామంలో ఊరేగింపు చేసి జై భారత మాతాకీ జై అంటె నినాదాలు చేస్తూ జెండా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, యువకులు, పాల్గొన్నారు.

**మల్దకల్‌లో..** మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామ పంచాయతీలో 75వ స్వతంత్ర దినోత్సవం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి జాతీయ జెండాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి, సర్పంచ్ ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి రాము, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

**ధరూర్‌లో..** ఆజాదీకా అమృత్ మహోత్సవ్ 2కె రన్ కార్యక్రమంలో భాగంగా ధరూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం వైఎస్సార్ చౌరస్తా నుండి ర్యాలీని ప్రారంభించి, ఫ్రీడం రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ జబ్బార్, ఎస్సై కర్ని శేఖర్‌రెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, అబ్రహాం, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**కెటిదొడ్డిలో..** కెటిదొడ్డి మండల కేంద్రంలో గురువారం స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 7 గం.లకు తహసిల్దార్ సుందర్‌రాజు ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ కరుణాకర్, మండల జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, గ్రామ సర్పంచ్ పావని వీరేష్, మండల అధ్యక్షుడు ఉరుకుంద, యుగంధర్, చక్రధర్‌రావు, ఎంఆర్ఐ నాగేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**గద్వాలలో..** గురువారం గద్వాల మండలం వీరాపురం హనుమాన్ టెంపుల్ నుండి ఫ్రీడమ్ రన్ గద్వాల రూరల్ ఎస్సై ఆనంద్ ప్రారంభించారు. మువ్వన్నెల రంగులతో ఉన్న బెలూన్లను గాల్లోకి ఎగురవేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. జడ్పీటిసి రమేష్, వీరాపురం సర్పంచ్ వెంకట్రాములు, ఎంపిడిఓ రవిందర్, ఎంపిపి ప్రతాప్‌గౌడ్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఉట్కూర్‌లో..** మండల కేంద్రంలో గురువారం ఉట్కూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 2కె ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఫ్రీడమ్ రన్ విజయవంతం చేసిన పోలీస్ బృందానికి ఎస్సై రాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వజ్రోత్సవాల కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఏ రాష్ట్రం తెలంగాణకు పోటీ ఇవ్వడానికి దరిదాపుల్లో కూడా లేవని ఈ ఘనత మన సిఎం కెసిఆర్ అని ఈ స్పూర్తిని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరు భావితరాల కోసం గొప్ప జ్ఞాపకంగా మిగల్చాలని సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉట్కూర్ ఎంపిటిసి హనుమంతు, మాజీ సర్పంచ్ భాస్కర్, ఎంఈఓ, పోలీస్ సిబ్బంది వెంకటయ్య, ఎంపిడిఓ, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

**ఉప్పునుంతలలో..** స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మూడవ రోజు పోలీస్‌శాఖ వారి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తా నుండి కస్తూర్బా గాంధి విద్యాలయం వరకు ఫ్రీడమ్ రన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం పాల్గొన్న యువకులకు మెమెంటోలు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌తో పాటు అచ్చంపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పాండునాయక్, డీఎస్పీ కృష్ణకిశోర్, సిఐ అనుదీప్, తహసిల్దార్ శైలేంద్రకుమార్, ఎంపిడిఓ విజయభాస్కర్, ఎస్సై శేఖర్‌గౌడ్, సర్పంచ్ సరితానంతరెడ్డి, గ్రామస్తులు, యువకులు 250 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో ఫ్రీడం రన్‌లో యువకులు గాయపడిన వారికి వెంటనే ప్రథమ చికిత్స నిర్వహించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఫార్మాసిస్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైద్యసేవలు అందుబాటులో ఉంచారు.

● లక్ష్మాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ, పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్తులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి మనదేశ ఐక్యతను చాటాలని కోరారు. గ్రామ ఉపసర్పంచ్ వావిలాల రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజారత్నం, పాఠశాల హెచ్ఎం బసవయ్య, మాజీ వైస్ ఎంపిపి గోవర్దన్‌రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు మణెమ్మ, బుక్ కీపర్ అనసూయ, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


































**శ్రీరంగాపురంలో..** మండల కేంద్రంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల పోరాటాలను స్మరించుకుంటూ, శ్రీరంగాపురం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 7 గంటలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి కంబళాపూర్ రోడ్ మార్గంలో హద్దురాయినం 5 వరకు వెళ్లి తిరిగి మరల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు 3కెఎం ఫ్రీడం రన్ ను నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ఎస్ఐ కేటి మల్లేష్ నోడల్ అధికారి గా వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ ఆర్.గాయిత్రి, ఎంపీడీఓ ప్రసన్న కుమారి, తహసిల్దార్ అబ్రహం లింకన్, సర్పంచ్ వినిలారాణి, ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, ఎక్స్‌సైజ్ సీఐ ఓంకార్, ఎక్సైజ్ సతీష్, ఎంపీఓ రాజు, పంచాయితీ కార్యదర్శి సహదేవుడు, ఆర్ఐ రాధాకృష్ణ, కోఆప్షన్ ఆరిఫ్, టీఆర్ఎస్ నాయకులు పృధ్వీరాజ్, కురుమయ్య, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, గ్రామ యువకులు, ప్రజాప్రతినిధులు, అధిక మొత్తంలో పాల్గొని విజయవంతం చేశారు. అల్వాల నవీన్‌గౌడ్, లెక్చరర్ కురుమూర్తి, సంతోష్ నాయుడు, సంపత్ నాయుడు, బందెల వెంకటేష్, శ్రీరాములు, నాయకులు డి.శ్రీనివాస్, చీర్ల ఆనంద్, పురుషోత్తం యాదవ్, పాటశాల విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, గ్రామ పంచాయితీ సిబ్బంది, వివిధ పార్టీ లనాయకులు, తదితరులు పాల్గొన్నారు .

**కల్వకుర్తిలో..** స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏళ్ళు గడుస్తున్న సందర్భంగా దేశ, రాష్ట్ర గ్రామాల్లో సైతం వజ్రోత్సవాల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశానుసారం గురువారం రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, విద్యాశాఖతో పాటు పలు శాఖల అధికారుల సమన్వయంతో ప్రజా ప్రతినిధులు ఫ్రీడ్ం రన్ కార్యక్రమాన్నినిర్వహించారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి పట్టణంలోని పలు వీధుల గుండా తిరుగుతూ పంజుగుల రోడ్డు వరకు 3కే రన్‌ను నిర్వహించారు. ఈ వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించి పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, విద్యాశాఖతో పాటు ప్రజా ప్రతినిధులు, యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.

**పాన్‌గల్‌లో..** భారత స్వతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా గురువారం పాన్‌గల్ మండల కేంద్రంలో పోలీస్ శాఖ తో పాటు పలు శాఖల అధికారులు ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమం విజయవంతం అయ్యింది. అంబేద్కర్ చౌరస్తాలో ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ నెల 22 వరకు వజ్రోత్సవాలు కొనసాగుతాయని శుక్రవారం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఎక్కడివారక్కడ జాతీయ గీతాలాపన చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి జాతీయ జెండాను ఇవ్వడం జరుగుతుందని శనివారం అందరు ఇండ్లపై జాతీయ జెండాను ఎగరవేయాలని కోరారు. ఫ్రదం కార్యక్రమం అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్తపేట స్టేజీ వరకు కొనసాగింది. కార్యక్రమంలో ఎస్ఐ నాగన్న, ఎంపీడీఓ నాగేశ్వర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ చక్రపాణి, పాన్‌గల్ సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, ఏపీఓ కురుమయ్య, స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, యువకులు, ప్రజా సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

**ధన్వాడలో..** ధన్వాడ మండలంలోని గున్‌ముక్ల గ్రామములో పాఠశాల విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామయువకులు కలిసి స్వాతంత్రంవచ్చి 75 సంవత్సరాలు కావోస్తునందన ఫ్రీడమ్ రన్‌నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల నుండి బయలుదేరి గ్రామ వీధులగుండా నినాదాలు చేస్తూ ఫ్రీడమ్ రన్ చేశారు.

● అప్పంపల్లి గ్రామములో 75వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అనుసారం అప్పంపల్లి గ్రామపంచాయతిలో సర్పంచ్ శ్రీ వై.తిరుపతి రెడ్డి మరియు పంచాయతీ కార్యదర్శి హరికృష్ణ అధ్యక్షతన వజ్రోత్సవాలు సందర్భంగా ఫ్రీడమ్‌రన్ మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సింగల్‌విండో ఛైర్మన్ వె. వెంకట్రామి రెడ్డి , వార్డు సభ్యులు యూవజన సంఘాల నాయకులు మరియు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

**ఇటిక్యాలలో..** భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని పిలుపునివ్వగా అందులో భాగంగా గురువారం మండల కేంద్రంలో 2కె ఫ్రీడం రన్ సిఐ సూర్యనాయక్, తహసిల్దార్ సుబ్రమణ్యం, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు గోకారి వెంకటస్వామిల ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు. అదేవిధంగా పదవ బెటాలియన్‌లో కమాండెంట్ రామ్ ప్రకాష్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ సాంబశివరావు నేతృత్వంలో 5కె రన్ సిబ్బందికి నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంత్‌గౌడ్, సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, సర్వారెడ్డి, యుగంధర్‌రెడ్డి, గుమ్మ గోవర్ధన్, విద్యార్థులు పాల్గొన్నారు.

**కృష్ణలో..** మండల కేంద్రంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 75వ భారతదేశ స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ఆజాది కా అమృత్ వారోత్సవాల సందర్భంగా గురువారం ఫ్రీడం రన్ ఏర్పాటు చేశారు. జాతీయ జెండాలను చేతబట్టి కృష్ణ ప్రధాన కూడలి నుండి హిందూపూర్ క్రాస్ రోడ్డు వరకు 2కె రన్ ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై విజయ్‌భాస్కర్, ఎంపిడిఓ శ్రీనివాసులు, గ్రామసర్పంచ్ రాధ మహదేవ్, బిజెపి అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లె నర్సప్ప, మండల గిర్దావరి వెంకట్రాములు, రెవెన్యూ సిబ్బంది, వివిధ గ్రామాలలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని అలవర్చుకోవాలి -ఎంపిపి శశికళా భీంరెడ్డి**

**కోయిల్‌కొండలో..** సమాజంలోని ప్రతి ఒక్కరు జాతీయ భావాన్ని అలవర్చుకోవాలని ఎంపిపి శశికళ భీంరెడ్డి పేర్కొన్నారు. గురువారం భారత జాతీయ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అదికారులు, యువకులు, ప్రజాప్రతినిధులు మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి పాత బస్‌స్టేషన్ వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు. అనంతరం స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతానికి చేరుకుని భారత వజ్రోత్సవాల గురించి ఎంపిపి మాట్లాడారు. విద్యార్థులు బాల్యం నుండి దేశభక్తిని అలవర్చుకోవాలని సూచించారు. మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బి. కృష్ణ,సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, తహసిల్దార్ ప్రేమ్‌రాజ్, ఎంపిడిఓ జయరాం, ఎస్సై శ్రీనయ్య, మండల వ్యవసాయాధికారి రాంపాల్, అన్ని శాఖల అధికారులు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

**మక్తల్‌లో..** భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం 6 గం.లకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీడం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట పోలీసులు, నాయకులు, విద్యార్థులు అనుసరించారు. పోలీసులు దేశభక్తిని పెంపొందించేందుకు సీఐ సీతయ్య ఆదేశాల మేరకు క్రిష్ణ, మాగనూరు, మక్తల్ ఎస్సైలు 2కె రన్ నిర్వహించగా ఆయా మండలాల్లోని ప్లే గ్రౌండ్ నుండి ఎస్సైలు ఫ్రీడం రన్ ప్రారంభించారు. కార్యక్రమంలో పిఇటిలు విద్యార్థులు, అచల పక్ష నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

**లింగాలలో..** మండల కేంద్రమైన లింగాలలో నిర్వహించిన ఫ్రీడం 2కె రన్ ఉల్లాసంగా, ఉత్సాహంగా జరిగింది. స్థానిక ఏకలవ్య విగ్రహం నుండి మగ్దుంపూర్ చౌరస్తా వరకు ప్రధాన రహదారిపై సాగిన 2కె రన్‌లో యువకులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నముక లాంటి యువత వ్యసనాలకు బానిస కాకుండా ఎంచుకున్న రంగంలో రాణిస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో ముందుండాలని సూచించారు. స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా నిర్వహించే వేడుకల్లో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన నియమాలను వివరించారు. ఈనెల 16న ఉదయం 11 గం.లకు మండలంలోని అన్ని గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో అన్ని శాఖల సమన్వయంతో ఏకకాలంలో నిర్వహించే సామూహిక జాతీయ గీతాలాపనలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఎంపిడిఓ గీతాంజలి, సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, టిఆర్ఎస్ నాయకులు కేటి తిరుతపయ్య పాల్గొన్నారు.

**భూత్పూర్‌లో..** పట్టణ కేంద్రంలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్ కరస్పాండెంట్ గొడుగు వెంకటయ్యకు భూత్పూర్ మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్,మేనేజర్ అశోక్‌రెడ్డిలు గురువారం పాతిక జాతీయ జెండాలను పాఠశాలకు బహుకరించారు.జాతీమ జెండాలను పాఠశాలతో పాటు పరిసర దుకాణాలు, కార్యాలయాల సముదాయాలకు అందివ్వమని కరస్పాండెంట్‌ను వారు కోరారు.గడిచిన రెండ్రోజులుగా భూత్పూర్ పట్టణంలో పట్టణ మున్సిపల్ శాఖ ఇంటింటికి జెండాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

**రాజాపూర్‌లో..** 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఉన్నతాధికారుల పిలుపు మేరకు రాజాపూర్ మండల కేంద్రం నుండి కుచ్చర్కల్ గ్రామం వరకు గురువారం ఉదయం 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 2కె రన్‌లో మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులు పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు 2కె రన్‌లో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 2 కె రన్‌లో పాల్గొని ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన రాహుల్, పురందాస్, గౌతమ్‌లకు పోలీస్ శాఖ వారి తరపున పలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పలు పార్టీలకు చెందిన నాయకులు, అధికారులు, పోలీసులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**వెల్దండలో..** దేశ స్వాతంత్ర వజ్రోత్సవ వేడుకలు ప్రతి ఒక్కరిలో సంతోషం నింపాలని, ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలని సీఐ రామకృష్ణ, ఎస్ఐ నర్సింహ్ములు, జెడ్పీటీసీ విజితారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డిలు అన్నారు. గురువారం వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఫ్రీడమ్ రన్‌ను సీఐ రామకృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. శ్రీశైలం-హైదరాబాద్ జాతీయ రహదారి నుంచి గుండాలో రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఫ్రీడంరన్‌ను నిర్వహించారు. ఈ ఫ్రీడంరన్‌లో యువకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొని మువ్వెన్నెల జెండాలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో నాయకులు వై.విజయేందర్‌రెడ్డి, అలీమ్, నిరంజన్, ప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రాధకృష్ణ, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, నర్సింహ్మ ముదిరాజ్, యాదగిరి, శివప్రసాద్, గిరి, రాజుయాదవ్, నిరంజన్, రాములునాయక్‌తో పాటు ఆయా శాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.